

మెదడుకు.. పదును?

# కరెంట్ మీటర్

**1** భారతదేశపు రెండో అణుశక్తి ఆధారిత బాలిస్టిక్ మిసైల్ జలాంతర్గామి ఆగస్ట్ 29న విశాఖపట్టణంలో సముద్ర ప్రవేశం చేసింది. ఆ అణు జలాంతర్గామి పేరేంటి?

**2** పీఆర్ శ్రీజేశ్ భారత హాకీ జట్టుకు దాదాపు ఇరవై ఏండ్లపాటు గోల్‌కీపర్‌గా వ్యవహరించాడు. ఇటీవల ఆయన ఆటకు వీడ్కోలు పలికాడు. దీంతో శ్రీజేశ్ స్థానంలో భారత హాకీ జట్టు గోల్‌కీపర్‌గా ఎవరు ఎంపికయ్యారు?

**3** కోల్‌కతాలో ఇటీవల ఓ వైద్యురాలిపై అత్యాచారం, హత్య జరిగింది. ఈ నేపథ్యంలో పశ్చిమబెంగాల్ రాష్ట్ర శాసనసభ అత్యాచారాలకు వ్యతిరేకంగా ఓ చట్టాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. ఆ చట్టం పేరేంటి?

**4** ఉత్తరాఖండ్ రాష్ట్రంలో హిమాలయాల్లో నెలకొన్న వ్యాస లోయలోని ఓ పర్వతంపై తొలిసారిగా మంచు అసలే కనిపించకుండా పోవడంతో వార్తల్లో ప్రముఖంగా నిలిచింది. ఆ పర్వతరాజం ఏ పేరుతో ప్రసిద్ధిచెందింది?

**5** మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు ఎనిమిది గంటల నిద్ర అవసరమని ఆరోగ్య నిపుణుల మాట. అయితే, జపాన్‌కు చెందిన ఓ వ్యక్తి మాత్రం 12 ఏండ్లుగా రోజుకు అర్ధగంట మాత్రమే నిద్రపోతున్న వార్త సంచలనమైంది. ఆ జపనీయుడు ఎవరు?

**6** టీ20 క్రికెట్ అంటే బంతి బౌండరీలు దాటాల్సిందే. బ్యాట్స్‌మెన్ బాల్‌ను కొడితే అయితే ఫోర్ లేదంటే సిక్స్. అలాంటి ఫార్మాట్‌లో ఒక ఏడాది కాలంలో 139 సిక్సర్లతో అత్యధిక సిక్స్‌లు కొట్టిన ఆటగాడిగా ఎవరు వార్తల్లో నిలిచారు?

**7** ఉద్యోగం మనిషి జీవితానికి ఆర్థిక భద్రతను ఇస్తుంది. అయితే, కొవిడ్ సంక్షోభం మనిషికి ప్రధాన ఉద్యోగంతోపాటు అవసరమైతే వేరే ఉద్యోగమూ చేయాల్సిన పరిస్థితి కల్పించింది. అమెరికాలో దీన్ని ఏ పేరుతో పిలుస్తున్నారు?

**8** టెక్నాలజీ దిగ్గజం ఆపిల్ సంస్థ కొత్త ముఖ్య ఆర్థిక అధికారి (సీఎఫ్ఓ)గా ఎవరిని నియమిస్తున్నట్టు ప్రకటించారు?

**9** హ్వాల్దిమిర్ పేరుతో 2019లో ప్రపంచం దృష్టిని ఆకర్షించిన ఓ సముద్రజీవి ఆగస్ట్ 31న నార్వేలో మరణించింది. రష్యా తరఫున నిఘా కోసం ఉపయోగించుకున్నట్టుగా భావిస్తున్న ఆ జీవి ఏది?

**10** ద కశ్మీర్ క్వశ్చన్, కాన్స్‌టిట్యూషనల్ క్వశ్చన్స్ ఇన్ ఇండియా, ద ప్రెసిడెన్షియల్ సిస్టమ్ మొదలైన పుస్తకాలను రచించిన సుప్రసిద్ధ న్యాయకోవిదుడు ఆగస్టు 29న మరణించారు. ఆయన ఎవరు?





## జవాబులు

1. ఐఎన్ఎస్ అరిఘాత్ (మొదటిది ఐఎన్ఎస్ అరిహంత్)
2. క్రిషన్ బహదూర్ పాఠక్
3. అపరాజిత మహిళలు, బాలల బిల్లు 2024
4. ఓం పర్వతం
5. దాయ్‌సుకె హోరి
6. వెస్టిండీస్ క్రికెటర్ నికోలస్ పూరన్
7. సైడ్ హస్టిల్
8. భారత సంతతికి చెందిన కేవన్ పరేఖ్
9. బెలుగా రకం తిమింగలం
10. అబ్దుల్ గఫూర్ నూరాని (94 ఏండ్లు)